موضوع الخطيب: الإيمان بربوبية الله

الخطيب: فضيلة الشيخ ماجد بن سليمان الرسي حفظه الله

لغة الترجمة : التلغو

المترجم: ابو حانية نشاط بيغ (@nishath )

رابط القناة: https://t.me/+udX_g5e4xhM5ZjQ1

## ఖుత్బా అంశము

## అల్లాహ్ యొక్క రబూబియత్ పై విశ్వాసం

**మొదటి ఖుత్బా :-**

إن الحمد لله، نحمده ونستعينه ونستغفره، ونعوذ بالله من شرور أنفسنا، ومن سيئات أعمالنا من يهده الله فلا مضل له، ومن يضلل فلا هادي له، وأشهد أن لا إله إلا الله وحده لا شريك له، وأشهد أن محمدًا عبده ورسوله.

﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُواْ اتَّقُواْ اللّهَ حَقَّ تُقَاتِهِ وَلاَ تَمُوتُنَّ إِلاَّ وَأَنتُم مُّسْلِمُونَ ﴾ [آل عمران: 102]

﴿ يَا أَيُّهَا النَّاسُ اتَّقُواْ رَبَّكُمُ الَّذِي خَلَقَكُم مِّن نَّفْسٍ وَاحِدَةٍ وَخَلَقَ مِنْهَا زَوْجَهَا وَبَثَّ مِنْهُمَا رِجَالًا كَثِيرًا وَنِسَاء وَاتَّقُواْ اللّهَ الَّذِي تَسَاءلُونَ بِهِ وَالأَرْحَامَ إِنَّ اللّهَ كَانَ عَلَيْكُمْ رَقِيبًا ﴾ [النساء: 1]

﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَقُولُوا قَوْلًا سَدِيدًا ۝ يُصْلِحْ لَكُمْ أَعْمَالَكُمْ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ وَمَن يُطِعْ اللَّهَ وَرَسُولَهُ فَقَدْ فَازَ فَوْزًا عَظِيمًا ﴾ [الأحزاب: 70-71]

స్తోత్రాలు మరియు దరూద్ తరువాత:-అన్నిటి కంటే ఉత్తమమైన మాట అల్లాహ్ మాట, మరియు అందరి కంటే ఉత్తమమైన పద్ధతి ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం వారి పద్ధతి. అన్నిటి కంటే నీచమైనది ఇస్లాంలో కొత్తగా సృష్టించబడిన బిద్అత్ కార్యాకలాపాలు మరియు ఇస్లాంలో కొత్తగా సృష్టించబడిన ప్రతీ కార్యము బిద్అత్ క్రిందకే వస్తుంది మరియు ప్రతీ బిద్అత్ మార్గభ్రష్టత్వము మరియు ప్రతీ మార్గభ్రష్టత్వము నరకము లోకి తీసుకువెళ్ళేదే.

ఓ విశ్వాసులారా!

అల్లాహ్ కు భయపడండి ఆయన ఎల్లప్పుడు మిమ్మల్ని చూస్తున్నాడనే భావన కలిగి ఉండండి, ఆయనను అనుసరించండి మరియు ఆయన

అవిధేయత నుండి దూరంగా ఉండండి అల్లాహ్ పై విశ్వాసం కొరకు నాలుగు విషయాలపై విశ్వాసం తప్పనిసరి అని తెలుసుకోండి: 1. సర్వ లోపాలకు అతీతుడైన, అల్లాహ్ యొక్క ఉనికి పై విశ్వాసం 2. ఆయనే పాలకుడు అనే విషయం పై విశ్వాసం. 3.ఆయన ఏకత్వము, దైవత్వము పై విశ్వాసం.4.ఆయన శుభ నామములు,గుణాలపై విశ్వాసం.

ఈ అంశంలో మనము అల్లాహ్ యొక్క రుబూబియత్(అల్లాహ్ ఏ పోషకుడు,పాలకుడు అనే విషయం) పై విశ్వాసం గురించి మాత్రమే చర్చించుకుందాం.

**అల్లాహ్ దాసుల్లారా**! అల్లాహ్ యొక్క రుబూబియత్ పై విశ్వాసం అంటే అర్థం పాలించే, పోషించే వాడు ఒకే ఒక్క అల్లాహ్ అని ఆయనకు సహవర్థులు గానీ సహాయకులు గానీ ఎవ్వరూ లేరని విశ్వసించటం. రబ్ అంటే, ఆయనకు సృష్టించే శక్తి ఉంటుంది, ఆయనప్రతీ వస్తువుకు యజమాని, ఆయన ఆజ్ఞ మాత్రమే చెల్లుతుంది అంటే ఆయన ఆజ్ఞతో విశ్వ పరిష్కారాలు  నిర్వహించబడతాయి.

ఆయన తప్ప మరో సృష్టికర్త లేడు, ఆయన తప్ప మరో

యజమాని లేడు, ఆయన తప్ప ఆజ్ఞాపించేవాడు మరొకడు లేడు. అల్లాహ్ తఆలా ఆయన ఒక్కడే సృష్టికర్త అని చెబుతూ ఇలా ప్రకటించాడు:

أَلَا لَهُ ٱلْخَلْقُ وَٱلْأَمْرُ

వినండి! సృష్టి ప్రక్రియ ఆయన స్వంతం. ఆజ్ఞాపన ఆయన సొత్తు. (అల్ రాఫ్:54)

ఇంకా ఇలా అన్నాడు:

بَدِيعُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ

భూమ్యాకాశాలను ప్రప్రథమంగా సృష్టించినవాడు ఆయనే.

(బఖరా: 117)

ఇంకా ఇలా సెలవిచ్చాడు:

ٱلْحَمْدُ لِلَّهِ فَاطِرِ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ

సర్వస్తోత్రాలు (శూన్యంలో నుంచి) ఆకాశాలను, భూమిని సృష్టించిన అల్లాహ్‌కే శోభిస్తాయి.

ఓ విశ్వాసులారా! అల్లాహ్ తఆలా సృష్టించిన పూర్తి సృష్టిలో ఈ పది అన్నిటి కంటే గొప్పవి, ఆకాశము, భూమి, సూర్యుడు చంద్రుడు, రాత్రింబవళ్ళు, మానవుడు, నాలుగుకాళ్ళ పై నడిచే జంతువులు మరియు వర్షము. అల్లాహ్ తఆలా దివ్య ఖుర్ఆన్ లో అనేక చోట్ల తమ సృష్టి గురించి ప్రస్తావిస్తూ తమను తాము పొగుడుకున్నాడు ప్రత్యేకంగా కొన్ని సూరాల ప్రారంభ వాఖ్యాలలో ఉదా: సూరతుల్ జాసియా లో ఇలా సెలవిచ్చాడు.

حم *تَنزِيلُ ٱلْكِتَٰبِ مِنَ ٱللَّهِ ٱلْعَزِيزِ ٱلْحَكِيمِ * إِنَّ فِى ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ لَءَايَٰتٍ لِّلْمُؤْمِنِينَ* وَفِى خَلْقِكُمْ وَمَا يَبُثُّ مِن دَآبَّةٍ ءَايَٰتٌ لِّقَوْمٍ يُوقِنُونَ* وَٱخْتِلَٰفِ ٱلَّيْلِ وَٱلنَّهَارِ وَمَآ أَنزَلَ ٱللَّهُ مِنَ ٱلسَّمَآءِ مِن رِّزْقٍ فَأَحْيَا بِهِ ٱلْأَرْضَ بَعْدَ مَوْتِهَا وَتَصْرِيفِ ٱلرِّيَٰحِ ءَايَٰتٌ لِّقَوْمٍ يَعْقِلُونَ*

హా మీమ్ *ఈ గ్రంథావతరణ సర్వాధిక్యుడు, వివేచనా పరుడైన అల్లాహ్ తరఫున జరిగింది. నిశ్చయంగా ఆకాశాలలో, భూమిలో విశ్వసించిన వారి కోసం ఎన్నో సూచనలున్నాయి. స్వయంగా మీ పుట్టుకలోనూ, ఆయన సర్వవ్యాప్తం చేసే జంతువుల పుట్టుకలోనూ నమ్మే జనుల కొరకు సూచనలున్నాయి. రేయింబవళ్ళ రాకపోకలలోనూ, అల్లాహ్ ఆకాశం నుంచి ఉపాధిని (వర్షం రూపంలో) కురిపించి, భూమిని చచ్చిన పిదప బ్రతికించటంలోనూ, వాయువుల మార్పులోనూ బుద్ధిజ్ఞానాలు గలవారికి పలు సూచనలున్నాయి.

యాజమాన్యంలో ఆ అల్లాహ్ ఏకైకుడని చెప్పడానికి గల ఆధారము : అల్లాహ్ తమ దివ్యఖుర్ఆన్ లో ఇలా సెలవిస్తున్నాడు

وَقُلِ ٱلْحَمْدُ لِلَّهِ ٱلَّذِى لَمْ يَتَّخِذْ وَلَدًا وَلَمْ يَكُن لَّهُۥ شَرِيكٌ فِى ٱلْمُلْكِ وَلَمْ يَكُن لَّهُۥ وَلِىٌّ مِّنَ ٱلذُّلِّ ۖ وَكَبِّرْهُ تَكْبِيرًۢا

ఇంకా ఇలా చెప్పు: "ప్రశంసలన్నీ అల్లాహ్‌కే శోభిస్తాయి. ఆయన ఎవరినీ సంతానంగా చేసుకోలేదు. తన విశ్వ సామ్రాజ్యంలో ఆయనకు భాగస్వాములెవరూలేరు. ఒకరి సహాయ సహకారాలపై ఆధారపడటానికి ఆయన ఏ మాత్రం బలహీనుడు కాడు. కాబట్టి నువ్వు ఆయన గొప్పదనాన్ని ఘనంగా కీర్తిస్తూ ఉండు."

ఇంకా ఈ వాఖ్యము కూడా దీనికి ఆధారము

ذَٰلِكُمُ ٱللَّهُ رَبُّكُمْ لَهُ ٱلْمُلْكُ ۚ وَٱلَّذِينَ تَدْعُونَ مِن دُونِهِۦ مَا يَمْلِكُونَ مِن قِطْمِيرٍ

ఈ అల్లాహ్‌యే మీ ప్రభువు. విశ్వసామ్రాజ్యాధికారం ఆయనదే. ఆయన్ని వదలి మీరు ఎవరెవరిని పిలుస్తున్నారో వారు ఖర్జూరపు టెంకపై ఉండే పొరకు కూడా యజమానులు కారు.

ఆజ్ఞాపించటంలో మరియు (లోకాల పరిష్కారాల్లో) ఆ అల్లాహ్ ఒక్కడేనని చెప్పడానికి ఈ వాక్యము ఆధారము.

أَلَا لَهُ ٱلْخَلْقُ وَٱلْأَمْرُ

వినండి! సృష్టి ప్రక్రియ ఆయన స్వంతం. ఆజ్ఞాపన ఆయన సొత్తు. (అల్ రాఫ్:54)

మరో ఆధారము:

إِنَّمَا قَوْلُنَا لِشَىْءٍ إِذَآ أَرَدْنَٰهُ أَن نَّقُولَ لَهُۥ كُن فَيَكُونُ

మేము దేన్నయినా చేయాలని సంకల్పించుకున్నప్పుడు 'అయిపో' అని అంటే చాలు, అది అయిపోతుంది.(అన్నహల్:40)

మరో ఆధారము

وَإِلَيْهِ يُرْجَعُ ٱلْأَمْرُ كُلُّهُۥ

సమస్త వ్యవహారాలూ ఆయన వైపుకే మరలించబడతాయి. (హూద్:123)

ఓ ముస్లిములారా ఆజ్ఞలు రెండు రకాలు 1.షరీఅతు పరమైన ఆజ్ఞ 2.విశ్వ పరమైన ఆజ్ఞ. పరీఅతు, ధార్మికపరమైన ఆజ్ఞల సంబంధం షరీఅతుల, ప్రవక్తత్వాలతో ఉంటుంది. అయితే ఆ అల్లహ్ ఒక్కడే తమ వివేకముతో అవసరాలనుసారం ధార్మిక నియమనిబంధనాలపై ఇవ్వాల్సిన ఆజ్ఞలు ఇస్తాడు రద్దు చేయాల్సినవి రద్దు చేస్తాడు. ఆయనే మానవులకు పరిస్థితులను సరిదిద్దే విధంగా దానికి తగిన పరీఅతును నియమించాడు మరియు ఆయన వద్ద స్వీకరించబడే ఆరాధనలను, ఆచరణలను చట్టబద్ధమైనవిగా చేసి ఉంచాడు. ఎందుకంటే ఆయనకు మానవుల పరిస్థితులు వారి వ్యవహారాల గురించి తెలుసు మరియు ఆయన వారి పై కరుణించే కరుణామయుడు కూడాను.

అల్లాహ్ ఇచ్చేటటువంటి ఆజ్ఞ యొక్క రెండవ రకం విశ్వానికి సంబంధించిన ఆజ్ఞ! దీని సంబంధము విశ్వపరమైన వ్యవ హారాలతో మరియు దాని పరిష్కారాలతో ఉంటుంది. అందుకనే మేఘాలను ఎగురమని, వర్షాన్ని కురవమని, జీవన్మరణాలు, ఉపాధి మరియు సృష్టి, ఆపదను తొలగించే, విశ్వాన్ని సమాప్తం చేసేటటువంటి అన్నీ వ్యవహారాల ఆజ్ఞలు ఇచ్చేవాడు ఆ అల్లాహ్ ఒక్కడే. అందుకనే ఈ వ్యవహారాలలో అల్లాహ్ ఏ ఆజ్ఞ ఇచ్చినా అది జరిగే తీరుతుంది. దాని పై ఎవరూ ఆధిపత్యం పొందలేరు దానిని ఎవరు తప్పించలేరు.

అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు:

إِنَّمَا قَوْلُنَا لِشَىْءٍ إِذَآ أَرَدْنَٰهُ أَن نَّقُولَ لَهُۥ كُن فَيَكُونُ

మేము దేన్నయినా చేయాలని సంకల్పించుకున్నప్పుడు 'అయిపో' అని అంటే చాలు, అది అయిపోతుంది.(అన్నహల్:40)

ఇంకో చోట ఇలా సెలవిస్తున్నాడు

وَمَآ أَمْرُنَآ إِلَّا وَٰحِدَةٌ كَلَمْحٍۭ بِٱلْبَصَرِ

మా ఆజ్ఞ ఒక్కటి చాలు, (అది అమల్లోకి రావటం అనేది) రెప్పపాటు కాలంలో జరిగిపోతుంది. (అల్ ఖమర్:50)

అంటే ఏదైనా మేము జరపాలి అని అనుకుంటే కేవలం ఒకే ఒక్క మాట ఒకే సారి చెప్పటం ద్వారా అది రెప్పపాటు సమయంలో జరిగిపోతుంది. అది జరగడానికి ఒక్క క్షణం కూడా అలస్యం అవ్వదు.

సారాంశం ఏమిటంటే ఆజ్ఞలు రెండురకాలు: 1. విశ్వపరమైన ఆజ్ఞలు 2. ధర్మ పరమైన ఆజ్ఞలు. దాని ప్రకారంగానే ప్రళయదినాన లెక్క తీసుకోవటం జరుగుతుంది.

అల్లాహ్ తఆలా నాకు మరియు మీకు ఖుర్ఆన్ యొక్క శుభాలను ప్రసాదించుగాకా, నాకు మరియు మీకు అందులో ఉన్న వివేక పూరితమైన బోధనల ద్వారా లాభాన్ని చేకూర్చుగాకా,నేను నా ఈ మాట ద్వారా నాకొరకు, మీకొరకు క్షమాపణను. వేడుకుంటున్నాను మీరు కూడా ఆయనతో క్షమాపణ వేడుకోండి. నిస్సందేహంగా ఆయన అమితంగా క్షమించే మహా కరుణామయుడు

రెండవ ఖుత్బా:-

الحمد لله وحده، والصلاة والسلام على من لانبي بعده:

స్తోత్రం మరియు దరూద్ తరువాత:

అల్లాహ్ దాసుల్లారా! అల్లాహ్ యొక్క భయభక్తులు కలిగి ఉండండి ఈ సృష్టిలో అల్లాహ్ యొక్క రుబూబియత్ను తిరస్కరించే వారు కూడా ఉన్నారా? అంటే లేదు హా కానీ గర్వం ఎవరి తలకెక్కిందో వారు తిరస్కరిస్తారు మరియు వారి దాన్ని తప్పుగా కూడా భావిస్తారు. ఉదా:- ఫిరౌన్ ఇలా చేసి తమ జాతి వారితో فَقَالَ أَنَا رَبُّكُمُ ٱلْأَعْلَىٰ

"నేనే మీ సర్వోన్నత ప్రభువును" అన్నాడు.

ఇంకా ఇలా అన్నాడు

يَٰٓأَيُّهَا ٱلْمَلَأُ مَا عَلِمْتُ لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرِى

"ఓ ప్రముఖులారా! నేను తప్ప మీకు మరో దేవుడున్నాడన్న సంగతి నాకు తెలీదు.

కానీ వాడు తన విశ్వాసం వలన ఇలా అనలేదు గర్వం, దౌర్జన్యం చేసే తత్వం వలన ఇలా అన్నాడు.

وَجَحَدُوا۟ بِهَا وَٱسْتَيْقَنَتْهَآ أَنفُسُهُمْ ظُلْمًا وَعُلُوًّا

నిజానికి వారి మనసులు (సత్యాన్ని) నమ్మినప్పటికీ అన్యాయం, అహంకారంతో వారు దాన్ని త్రోసిపుచ్చారు.

అల్లాహ్ మీపై కరుణించుగాక! మహాప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం కాలంలో అవిశ్వాసులు అల్లాహ్ ఏ పాలకుడు, పోషకుడు అని విశ్వసించేవారని మీరు తెలుసుకోండి, అల్లాహ్ ఏ సృష్టికర్త, ఉపాధిని ప్రసాదించేవాడని మరియు ఈ విశ్వానికి యుక్తిగలవాడని విశ్వసించేవారు. అయినప్పటికి వారు తమ ఆరాధనలో విగ్రహాలను మరియు అబద్ధపు దేవుళ్ళను చేర్చే వారు. వారి కోసము రకరకాల ఆరాధనలు చేసేవారు. ఉదా: దుఆ చేయడం, జంతుబలి చేయటం, మొక్కుబడులు చెల్లించటం మరయు సాష్టాంగం చేయటం మొదలుగునవి, అందుకనే వారు తిరస్కారులుగా నిలబడ్డారు, అల్లాహ్ యొక్క

రుబూబియత్ను విశ్వసించినా వారికి ఎటువంటి లాభము చేకూరలేదు. ఎందుకంటే వారు తౌహీదే రుబూబియత్ యొక్క ఉపకారణాలను విశ్వసించలేదు. అందులోని తౌహీదే ఉలూహియత్ ఒకటి , ఆరాధనకు ఒక్క అల్లాహ్ ఏ అర్హుడని విశ్వసించకుండా కేవలం రుబూబియత్ పై విశ్వాసం ఇస్లాంలో చేరడానికి తగదు.

అల్లాహ్ తన దివ్యఖుర్ఆన్ లో అవిశ్వాసులు ఆ అల్లాహ్ ఏ సృష్టికర్త మరియు పోషకుడు. అని విశ్వసించేవారని క్లుప్తంగా వివరించాడు:

قُلْ لِّمَنِ الْاَرْضُ وَمَنْ فِيْهَآ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ* سَيَقُوْلُوْنَ لِلّٰهِ قُلْ اَفَلَا تَذَكَّرُوْنَ *قُلْ مَنْ رَّبُّ السَّمٰوٰتِ السَّبْعِ وَرَبُّ الْعَرْشِ الْعَظِيْمِ * سَيَقُوْلُوْنَ لِلّٰهِ قُلْ اَفَلَا تَتَّقُوْنَ* قُلْ مَنْۢ بِيَدِه مَلَكُوْتُ كُلِّ شَیْءٍ وَّهُوَ يُجِيْرُ وَلَا يُجَارُ عَلَيْهِ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ*سَيَقُوْلُوْنَ لِلّٰهِ قُلْ فَاَنّٰى تُسْحَرُوْنَ*

"భూమి మరియు అందులో ఉన్న సమస్త వస్తువులు ఎవరివో మీకే గనక తెలిసి ఉంటే చెప్పండి?" అని (ఓ ప్రవక్తా!) వారిని అడుగు. "అల్లాహ్‌వే" అని వారు వెంటనే సమాధానం ఇస్తారు. "మరయితే మీరు హితబోధను ఎందుకు గ్రహించటం లేదు?" అని అడుగు. "సప్తాకాశాలకు, మహోన్నతమైన (అర్ష్) పీఠానికి అధిపతి ఎవరు?" అని వారిని ప్రశ్నించు. "అల్లాహ్‌యే" అని వారు జవాబిస్తారు. "మరలాంటప్పుడు మీరెందుకు భయపడరు?" అని వారిని (నిలదీసి) అడుగు. సమస్త విషయాల సార్వభౌమత్వం ఎవరి చేతుల్లో ఉందో, శరణు ఇచ్చేవాడెవడో, ఎవరికి వ్యతిరేకంగా ఏ శరణూ లభించదో - ఆయనెవరో మీకు తెలిసి ఉంటే చెప్పండి? అని (ఓ ప్రవక్తా!) వారిని అడుగు. "అల్లాహ్ మాత్రమే" అని వారు చెబుతారు. "మరైతే మీరు ఎలా మోసపోతున్నారు?" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.(మూమినూన్: 84-89)

అల్లాహ్ మీపై కరుణించుగాకా, అల్లాహ్ మీకు ఒక పెద్ద ఆచరణకై ఆజ్ఞాపించి ఉన్నాడని మీరు గుర్తుపెట్టుకోండి అల్లాహ్ ఇలా అన్నాడు.

إِنَّ اللَّهَ وَمَلَائِكَتَهُ يُصَلُّونَ عَلَى النَّبِيِّ ۚ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا صَلُّوا عَلَيْهِ وَسَلِّمُوا تَسْلِيمًا

**నిశ్చయంగా అల్లాహ్, ఆయన దూతలు కూడా దైవప్రవక్తపై కారుణ్యాన్ని పంపిస్తున్నారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా అతనిపై దరూద్ పంపండి. అత్యధికంగా అతనికి 'సలాములు' పంపుతూ ఉండండి.**

ఓ అల్లాహ్ నీ దాసుడు మరియు నీ ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం పై నీ కారుణ్యాన్ని అవతరింపజేయి ఆయన ఖలీఫాలు, తాబయీనులను పూర్తి చిత్తశుద్ధి తో అనుసరించే వారిని ఇష్టపడు, ప్రేమించు.

ఓ అల్లాహ్ ఇస్లాం, ముస్లిములకు గౌరవ మర్యాదలు ప్రసాదించు, షిర్క్, ముష్రికులను అవమానబరుచు. నీవు నీ దర్మమైన ఇస్లాంకు సెత్రువులు ఎవరైతే ఉన్నారో వారిని సర్వ నాశనం చేయి మరియు ఏకేశ్వరోపాసకులకు నీ సహాయాన్ని అందించు, ఓ అల్లాహ్ మా దేశాలలో భద్రతను ప్రసాదించు,మా నేతల వ్యవహారాన్ని సరిదిద్దు,సన్మార్గం చూపే మరియు సన్మార్గము పై నడిచే వారిగా చేయి.

ఓ అల్లాహ్ మమ్ముని, ఇస్లాం మరియు ముస్లిములను నష్టం లో ముంచే ఆలోచన ఎవరికైతే ఉందో వారిని వారిలోనే నిమఘ్నం చేసెయి వారి ఆలోచనను వారిపైపే త్రిప్పికొట్టు.

ఓ అల్లాహ్ ఖరీదుల పెరుగుదల, వడ్డీ, వ్యభిచారము, భూకంపాలు, పరీక్షలను మా నుండి దూరం చేయి, ప్రత్యేకంగా మా దేశము నుండి మరియు సాధారణంగా మస్లిముల అన్ని దేశాల నుండి బాహ్యమైన, అంతర్గత కళ్ళోలాలను మా నుండి దూరం చేసేయి.

ఓ అల్లాహ్ మా నుండి కష్టాలను, ఇబ్బందులను దూరం చేయి

ఓ మా ప్రభువా, ప్రపంచంలో మాకు పుణ్యాని పరలోకంలో మంచిని మరియు నరకం నుండి రక్షణను ప్రసాదించు ఆమీన్.

سبحان ربك رب العزة عما يصفون وسلام على المرسلين والحمد لله رب العالمين

రచన

మాజిద్ బిన్ సులైమాన్అర్రస్సీ.

జబీల్ పట్టణము సౌదీ అరేబియా

**అనువాదము**

అబూహానియా నిషాత్ బేగ్ జామియా

+916300587075

baignanunishath@gmail.com